విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ముస్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కావలి : ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టడం జరిగిందని, సెప్టెంబరు 24న మున్సిపల్ సర్కిల్లో మానవహారం చేపడుతామని, సెప్టెంబరు 25న జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాలు అందజేస్తామని, సెప్టెంబరు 26న రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందనితెలిపారు. కావలి పురపాలక సంఘం నందు కార్మికుల సమస్యలపై గతంలో అనేక మార్లు విన్నపములు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆహామీని మరచిపోయారని విమర్శించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలనికోరారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, జి.పి.ఎఫ్. ఖాతాలను ఓపెన్ చేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు, స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచాలని, డైలీవేజ్ కార్మికులను ఆప్కాస్ నందు చేర్చాలని, డైలీవేజ్ కూలీల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, యు.ఎ.ఎన్. నెంబరుకు కార్మికుల ఆధార్ లింకుచేయాలని, ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫాం ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన కారణంగా తొలగించిన కార్మికుల ఇ.పి.ఎఫ్. సెటిల్మెంట్ చేయాలని, ఆలాగే వారిస్థానంలో వారిపిల్లలను ఆప్కోస్ పెట్టకోవాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జి.ఒ. ప్రకారం జీతాలు ఇవ్వాలని, కావలి పట్టణ జనాభా, విస్తీర్ణం మేరకు తగిన సిబ్బందిని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పర్మినెంట్ వర్కర్ల చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యెండ్లూరి ఆదినారాయణ, గుంజి కిషోర్, ప్రభావతి, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోండి

- స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు ఖాదర్ భాషా

విశాలాంధ్ర - కావలి: ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రవి నర్సింగ్ హెూమ్, స్థానిక రెడ్ క్రాస్, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం వెంగళరావునగర్ ఉదయగిరి రోడ్డు పక్కన ఉన్న శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నందు ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి జరుగుతున్న 6వ వైద్య శిబిరంలో కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందాలని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు యమ్ అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలి

విశాలాంధ్ర - కావలి: ట్రూ అఫ్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం పేరుతో ఎడాపెడా ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ కాలనీలోని ప్రజలతో సీపీఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కరెంటు చార్జీలు పెంచే అధికారం విద్యుత్ బోర్డుకే ఉండేదని, అందువలన విద్యుత్తు చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు భయపడేవన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్తు సవరణ బిల్లు వలన రాష్ట్రంలో దళితులకు, పేదలకు అందుతున్న విద్యుత్తు సబ్సిడీలు పూర్తిగా రద్దు అయ్యే పరిస్థితి ఉంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మేడ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తల్లిపాలు విధిగా పట్టించాలి : అంగన్వాడీ సూపర్వైజర్

విశాలాంధ్ర - మనుబోలు: బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు తల్లి ముర్రు పాలు విధిగా పట్టించాలని తద్వారా బిడ్డకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందని మడమనూరు సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ ఆదినారా యణమ్మ అన్నారు. మడమనూరు సెక్టార్ కొమ్మలపూడి గ్రామంలో వెంక టాచలం సీడీపీఓ విజయలక్ష్మి చూచన మేరకు శుక్రవారం సూపర్వైజర్ ఆదినారాయణమ్మ ఆధ్వ ర్యంలో మనుబోలు మండలంలోని కొమ్మలపూడి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసో త్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్లు సీతారావమ్మ, సంతో షమ్మ. గర్భవతుల బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - మనుబోలు: వినాయక చవితి సందర్భంగా జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు మనుబోలులో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం మనుబోలు లోని పలు గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీ, తూర్పు గిరిజన కాలనీ,గమల్లపాలెంవద్ద ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద ఉన్న గణనాథునికి శ్రీ లక్ష్మీ గణపతి హెూమం, భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఆడిపూడి రామకృష్ణారెడ్డి భువనేశ్వరి దంపతులు కుమార్తె భావనలు వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు రాపూరు సబ్‌స్టేషన్,వెపి నాపి,చానయపాళంలో 6గం కరెంటు బ్రేక్ : సూపర్ వైజర్

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు కరెంట్ సబ్ స్టేషన్ పరిధిలో, వెపినాపి సబ్ స్టేషన్ పరిధిలో ని వెపినాపి,శానయ పాళెం గ్రామాల్లో కరెంట్ లైన్ మరమ త్తులు,వైర్లు తగలకుండా చెట్లు తొలగించడం పని నిమిత్తం శనివారం విద్యుత్ ఉదయం 8గం టల నుండి మధ్యాహ్నం 2 గం టల వరకు విద్యుత్ సరఫరా ఎ డి రవి కుమార్ అదేశాలతో 6 గంటలు నిలిపి వేయడం జరుగు తుందని ప్రజలు సహకరించా లని తెలియజేయడం జరుగు తుందని రాపూరు విద్యుత్ సూపర్ వైజర్ కార్తిక్ తెలియజేశారు.

అట్టహాసంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - కొండాపురం: మండలంలోని తూర్పుయర్రబల్లి లో ఘనంగా ఉత్సవాలు. వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను ఐదవ రోజు శుక్రవారం అట్టహాసంగా నిమజ్జనం చేశారు. కొండాపురం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఉదయం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం నేలపాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భారీగా నిర్వహించారు. లడ్డును వేలంపా టలో నేలపాటి బ్రదర్స్ రూ. 65 వేలకు పాడడం జరిగింది.

ఘనంగా గణపతి ఉత్సవాలు



విశాలాంధ్ర -ముత్తుకూరు: ఈనెల 18 నుండి నేటి వరకు మండలంలోని పలు గ్రామాల్లో, వీధుల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల వద్ద ప్రతిరోజు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మదేవుని పంచాయతీ గురవయ్య సాల వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి పూజలు చేసిన అనంతరం పుట్టి మహెూత్సవం నిర్వహించారు. ఈ ఉట్టి దాత వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ముత్తుకూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ వద్ద, హరిజనవాడ లో, అరుంధతి వాడలలో ఏర్పాటుచేసిన విగ్రహాలకు కూడా నిర్వాహకులు ఉట్టి మహెూత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఐదవ రోజు కావడంతో విగ్రహాలను కూడా తీసుకుని వెళ్లి సముద్రంలో నిమజ్జనం చేస్తున్నారు.

చట్టాలపై సీఎంకు గౌరవం లేదు

: మాజీ మంత్రులు పొంగురు, సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : టీడీపీ అధినేతమాజీముఖ్యమంత్రి చంద్రబాబుఅక్రమఅరెస్టునిరసిస్తూ... టీడీపీనేతలనిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.ఈదీక్షల్లో భాగంగాఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఊరందూరు సురేంద్రబాబు ఆధ్వర్యంలో నెల్లూరు నగరం బట్వాడిపాళెంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చినందు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి ఈ కార్యక్రమంలోమాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతోపాటుపెద్ద సంఖ్యలోటీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొనిచంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూఏసుప్రభువుని వేడుకొంటూప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సోమిరెడ్డి,నారాయణ, శ్రీనివాసులురెడ్డి, సురేంద్రబాబులు మీడియాతో మాట్లాడారు చంద్రబాబును అక్రమ అరెస్ట్చేయించిన జగన్మోహన్ రెడ్డికిలాఅండ్ ఆర్డర్,చట్టాలుపైగౌరవం లేదని విమర్శిం చారు. ఎవరైతే చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టేందుకు సహకరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. త్వరలోనే చంద్రబాబు విడుదలవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు కరిముల్లా,నగర అధ్యక్షుడు మామిడాల మధు ,చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేత, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జెన్నిరమణయ్య,రాజానాయుడు, బాలా జీతిరుమల నాయుడు,టీడీపీముఖ్యనేతలుకార్యకర్తలుపాల్గొన్నారు

విద్యుత్ ఉద్యమానికి సిద్ధంకావాలి : సీపీఐ, సీపీఎం

----- 27న నెల్లూరు నగరంలో నిరసన ప్రదర్శన -----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్య మానికి ప్రజలు సిద్ధం కావాలని వామ పక్ష పార్టీలు పిలుపుని చ్చాయి శుక్రవారం నెల్లూరులోని సిపిఎం కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వామపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచిం దని, అలాగే ట్రూఅప్ చార్జీలు సర్దుబాటు చార్జీలు, స్లాబుల మార్పు పేరుతో వినియోగదారులపై మోయలేని భారాన్ని మోపిందని వారు ఆరోపించారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లుల వల్ల రాష్ట్రంలో పలు పరిశ్రమలు మూతపడ్డాయని, వ్యాపారులు వ్యాపారం చేయ లేక దెబ్బతిని ఆర్థికంగా కృంగిపోయారని తద్వారా ఉపాధి హామీ దెబ్బతిన్నదని, వారు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజల పైన 50 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపారు అని వారు విమర్శిం చారు స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ చేస్తు న్నారని దేశంలో కొన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు 7900 రూపా యల లోపు ఉంటే మన రాష్ట్రంలో ఇదే మీటర్లను 32 వేల రూపా యలకు ఒప్పందంలో కుదుర్చుకోవడం జరిగిందని కనుక వీటన్నిటి పైన ప్రజల ఉద్యమిం చాల్సిన సమయం ఆసన్నమై నదని అందులో భాగంగా రాష్ట్రవ్యా ప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 27వ తేదీ పెద్ద ఎత్తున అన్ని జిల్లాలలో కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి కనువిప్పు వచ్చేలా చేయాలని అందులో భాగంగా నెల్లూరు జిల్లాలో 27వ తేదీ నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుంచి భారీ ఎత్తున ప్రదర్శనకు బయలుదేరి గల్లీ జిల్లా కలెక్టర్ కార్యాలయమున చేరుకొని తమ నిరసన తెలియజేయడం జరుగు తుందని ఈ కార్యక్రమంలో రాజకీయాలకుతీతంగా యావ న్మంది ప్రజానీకం పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియ జేయ వలసిందిగా వారుకోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ ,షాన్వా జ్, సిపిఐ సీనియర్ నాయకులువి రామరాజు,సిపిఎంజిల్లా కార్య దర్శి మూలం రమేష్ జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు కత్తి శ్రీనివాసులు కే.అజయ్‌కుమార్ అంకమరాజు, బత్తుల కృష్ణయ్య కత్తి శ్రీనివాసులు మూల వెంకయ్య సిపిఐ ఎంఎల్(న్యూడెమో క్రసీ) నాయకులుయానాదయ్య, లక్ష్మిరెడ్డి, సిపిఐ (ఎంఎల్) నాయకులు సాగర్,రాంబాబు,ఓపిడిఆర్‌ఓనాయకుడుశివతదితరులు పాల్గొన్నారు

నిరాహారదీక్షలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపోడి

విశాలాంధ్ర - రాపూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టుకు నిరసనగావెంక టగిరిలో జరు గుతున్న రిలే నిరాహార దీక్షలో రాపూరు మండల స్థానికులు తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ వచ్చిగళ్ళ రత్నయ్య , మండల ప్రధాన కార్యదర్శి తుమాటి పెంచలయ్య,రాపూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక చర్ల వేమయ్య, అఖిల వలస గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ్లపూడి శివారెడ్డి, మండలనాయకులతో గురువారం రిలే నిరాహారదీక్షలు లో పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డి పాలెం:ఏపీఎన్ జీఓ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష కార్య దర్శులు మన్నేపల్లి. పెంచల రావునాయుడు. వెంకట స్వామిల ఆధ్వర్యంలో జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధులు నిర్వహి స్తున్న సిబ్బందికి షుమారు 6 నెలల నుండి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నందున వారి సమస్యలను అక్కడి వైద్యాధికారి డాక్టర్ అహ్మెద్ దృష్టికి తీసుకెళ్ళి సిబ్బంది జీతాల విషయం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షములో ఉన్న తాది కార్లు దృష్టికి తెసుకెళతామని డాక్టర్‌కు చెప్పడం జరిగింది. అందుకు డాక్టర్ ఈ నెలాకరలోపు జీతాలు అయ్యేందుకు నేను గట్టిగా కృషి చేస్తానని అంతే కాకుండా నా వలన ఏమయినా సిబ్బందికి సమస్యలు ఉంటే ఇకమీదట అలా జరగకుండా చూసుకొంటానని డాక్టర్ యన్ జీ ఓ నాయకులకు తెలపడము జరిగింది.ఈ కార్యక్రమ ములో జిల్లా కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు ఆర్గనైజింగ్ కార్య దర్శి గాదిరాజు. రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈ.కరుణమ్మ,ఎన్.మధు,జిల్లా మహిళా చైర్ పర్సన్ చిన్నమ్మ,బుచ్చి తాలూకా అధ్యక్షులు ఎన్. విజయలక్ష్మీ,కార్యదర్శి షేక్ . బషీర్,ట్రెజరర్ కె.పద్మ,నెల్లూరు నగర ఉపాధ్యక్షులు షేక్.షంషుద్దీన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వి.ప్రేమలత, బుచ్చి తాలూకా కార్యవర్గ సభ్యులు ఐ.జాన్సీ,వి. రాధాలక్ష్మీ, నాగభూ షనమ్మ,రాజేశ్వరి సీ హెచ్ ఓ సుబ్బమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

అగస్త్యరెడ్డికి అరసం నివాళి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు నగర పద్యకవి అగస్త్య రెడ్డి వెంకురెడ్డి వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికి ప్రవృత్తిరీ త్యాప్రసిద్ధ పద్య కవిభగవద్గీత గ్రంధాన్ని "గీతాసుధాల హరి"పేరు తపద్యాలలోనికిఅనువదించి డా.సినారె.దివాకర్ల వేంకటావధాని, పుట్టపర్తినారాయణాచార్యులు వంటి సుప్రసిద్ధ పండితుల ప్రశం సలనందుకొన్నారు.వీరు షాణ్మాతుర స్తవ శతకము వంటి అనేక పద్యకృతులు వ్రాయడమేకాక పలుఅవ ధానలలో పాల్గొని అవధా నులకు అనేక సమస్యలనిచ్చిన ఘనత వీరిది 1995 ఫిబ్రవరి 11, 12,13 తేదీలలో నెల్లూరులో మూడు రోజులపాటు జరిగిన కవిత్రయ జయంత్యుత్సవాలలో అధ్యక్షునిగా వ్యవహరించడమే కాక, ద్విపద భాగవతాన్ని అద్భుతంగా వర్ణించారు. నెల్లూరు వేదం వారి అగ్రహారంలో శుక్రవారం తెల్లవారుఝామున స్వగృ హంలో వీరు స్వర్గస్థులయ్యారు. వీరిమరణం తెలుగు కవితారంగానికి తీరని లోటుగా భావిస్తూ అభ్యుదయ రచయితల సంఘం తర పున రాష్ట్ర కార్య వర్గసభ్యులు డా.పెరుగు రామకృష్ణ, నెల్లూరుజిల్లా శాఖ అధ్య క్షులు డాక్టర్గంగిశెట్టి శివకుమార్ ప్రధాన కార్యదర్శిడాక్టర్ కె.కరు ణశ్రీ, ఉపాధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య యితర కార్య వర్గ సభ్యులుశ్రద్ధాంజలిఘటించారు.

పువ్వాడి వెంకటేశ్వర్లును పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందు కూరు రూరల్ : కందు కూరు మునిసిపాలిటీ పరిధిలోని శామీర్ పాలెం గ్రామానికి చెందిన టిడిపి వార్డు అధ్య క్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ప్రమా దం తెలుసు కున్న కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హస్పిటల్‌కి వెళ్లి వెంకటే శ్వర్లుని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో ఆయన ఆరోగ్య పరి స్థితి గురించి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, మనికేమాల్యాద్రిమరియుఇతరనాయకులుపరామర్శించారు.

న్యూఢిల్లీలో బీసీల సమావేశంలో పాల్గొన్న బీదమస్తాన్‌రావు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : న్యూఢిల్లీలో ఏపీ భవన్ లో జరిగిన బీసీల మేధావుల సదస్సులో రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్రావు పాల్గొన్నారు. పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం, జనగణనలో బిసి కులగణన జరిపించడం, కేంద్ర ప్రభుత్వంలో బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయడం, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడం మొదలగు అంశాలను ఈ సమావేశంలో చర్చించారు ఈ సమావేశంలో సీనియర్ బీసీనాయకులు వి.హనుమం తరావు,రాజ్యసభసభ్యులుఆర్‌కృష్ణయ్య వివిధ రాష్ట్రాలనుండి వచ్చినబీసీ నాయకులు పాల్గొన్నారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి దొరసానమ్మ అమ్మవారు

నేడు దొరసానమ్మ అమ్మవారి గందోత్సవం

విద్యుత్ దీపాలతో దర్గా అలంకరణ - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అనుమసముద్రంపేటలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి ధర్మపత్ని(హబీబాఖాతూన్) దొరసానమ్మ అమ్మవారి గంధ మహెూత్సవం శనివారం అర్ధరాత్రి వక్ బోర్డ్ అధికారి హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా పీఠాధిపతి ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా, ఉప పీఠాధిపతి జునేద్ పాషాల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు. అమ్మవారి గందోత్సవం తిలకించేం దుకు ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ ,చతిస్గడ్ రాయపూర్, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకుంటున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక విద్యుత్ లైటింగ్ శామ్యానాలు , నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ముస్లిం పెద్దల వివరాల మేరకు చరిత్ర పరిశీలిస్తే కర్నూల్ నవాబు గారి కుమార్తె హబీబా ఖాతూన్ తన స్వప్నంలో వచ్చిన కలను తల్లిదండ్రులకు వివరించింది. మహిమాన్వితుడైన వ్యక్తి ఆమె స్వప్నంలో కనిపించాడని ఆ వ్యక్తిని వివాహం చేసుకుంటానని పట్టు పట్టింది. శ్రీ నాయాబ్ రసూల్ అప్పటికే కర్నూలు నవాబు గారి గుర్రపు శాలలో పనిచేస్తూ ఉండేవాడు. ఆయన మహిమలను తెలుసుకున్న నవాబు తన కుమార్తెకు కలలో వచ్చిన వ్యక్తి అతనే అని గ్రహించి ఆయనతో తన కుమార్తె ను ఇచ్చి వివాహం చేశారు. ఆయనే శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారు. వారి వివాహానంతరం కొంతకాలం అక్కడే ఉండి అనంతరం ఉదయగిరిలోను , ఆతర్వాత ఏఎస్‌పేటలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. శ్రీ హజరత్ వారు మరణానంతరం ఏఎస్పేటలో ఆయన సతీమణి దొరసానమ్మ అమ్మవారు సమాధిని ఏర్పాటు చేసి దర్గా నిర్మించారు. అనంతరం అమ్మవారు మరణానంతరం కూడా ఆయన పక్కనే సమాధిని ఏర్పాటుచేశారు. ప్రతిఏడాది రబీ ఉల్ అవ్వల్ నెలలో గందోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలకు ప్రారంభంలో అమ్మవారిగంధంఅనంతరంశ్రీ హజరత్ వారి గంధం జరుగుతుంది.

కోరిన కోర్కెలు తీర్చే తల్లి అమ్మవారు: శ్రీ హబీబా ఖాతూన్ అమ్మవారు భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతుంది. వందల సంవత్సరాలుగా కోట్లాది ప్రజలు దర్గాకు వచ్చి వారి మానసిక రుగ్మతలను తొలగించుకొని హాయిగా వెళుతుంటారు.

ఎం.ఎన్.సి ఎం.కోర్‌కు ప్రకాశం విద్యార్థుల ఎంపిక అపూర్వం: రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : పవర్ అండ్ ఆటోమేషన్ రంగంలో టెస్టింగ్, కమీషనింగ్ మరియు ప్రొడక్ట్ ట్రేడింగ్ కు ప్రసిద్ధిగాంచిన ఎం.కోర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ గురువారము విడుదల చేసిన ప్రాంగణ ఎంపిక ఫలితాల తుది జాబితాలో 18 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 16న, ఈ.సీ.ఈ మరియు ఈ.ఈ.ఈ విద్యార్థులకు ఎం.కోర్ సంస్థ ప్రాంగణ ఎంపికలు ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందిస్తూ ఈ విజయం అపూర్వంఅన్నారు. ఇలాంటి కోర్ కంపెనీ ఉద్యోగ అవకాశాలను ఇంకా భవిష్యత్తులో తమ విద్యార్థులకు కల్పించేలాగా కాలేజ్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ డిసంబర్ నుండి అత్యాధునిక ఈ-డిజైన్, పి.ఎస్ స్టడీస్ మరియు పవర్ ఆటోమేషన్ నందు శిక్షణ ఇస్తారు. తద్వారా కనీస మూడు లక్షల వార్షిక వేతనంతో కోర్ మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగ ఆఫర్ లెటర్ పొందుతారని తెలిపారు. ఈ ప్రాంగణం ఎంపికలో శ్రీలక్ష్మి, సీత, శ్రీని వాసులు, హారతి, రంగమ్మ, సుమతి, గాయత్రీ, పూజిత, సుహేలాల్, షబీనా, శ్రావణి, లక్ష్మీ మానస తదితర విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఇంఛార్జి యస్.యం.మీరావలి తో పాటు టి.పి.ఓ యస్.బాలకృష్ణ, ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్స్ గద్దె సురేష్ మరియు షరీఫ్ లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలలో మేలైన పోషకాలు : సీడీపీఓ

విశాలాంధ్ర - వలేటివారి పాలెం: చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, మినుములు, జొన్నలు వంటి వాటిలో పోషకాలు మెండుగా ఉన్నాయని గర్భవతులు తమ ఆహారంలో వీటిని తీసుకోవాలని సీడీపీఓ శర్మిష్ఠ అన్నారు. శుక్రవారం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం -2 సెక్టార్ లోని చుండి అంగన్వాడీ సెంటర్ -2లో పోషణ మాసోత్సవం కార్య క్రమం అంగన్వాడీ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ శర్మిష్ఠ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు ప్రధానంగా రక్తహీనత నివారణకు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ఇ.రాజ్యలక్ష్మి,జి.జ్యోతి,ఎన్.అరుణ,కె.కోటేశ్వరి,పార్వతి, సుమలత, హెల్పర్ ఇ.సుశీల, తల్లులు, బాలింతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

"పిఎం శ్రీ" పాఠశాల పరిశీలన

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా విద్యను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నదని సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర పరిశీలకులు శారదకుమారి, అపర్ణ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రా పురం ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలను విద్యా విషయాలపై, పాఠ్యపుస్తకాలపై, జగనన్న గోరుముద్ద తదితర సౌకర్యాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు చదువుతోపాటు విలువలను పెంపొందించే కథలు చెప్పాలన్నారు. వారి వెంట అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుధీర్‌బాబు, మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీప్ కుమార్, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్,ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులరెడ్డి,సిఆర్పి మల్లేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

జగన్ క్రైస్తవ ముసుగులో ఒక సైతాను

- టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాసు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు మాట్లాడుతూ.మీశత్రువులను ప్రేమిం చుడి, కీడుకు ప్రతికిడు చేయకూడదు అని బైబిల్లో ఉంది. నీవు క్రైస్తవుడనిచెప్పుకుంటున్నావు. నీవుచేస్తున్నదిఏమి సీఎం జగన్ అని ప్రశ్నించారు.దేవుని దయవల్ల నాకు ముఖ్యమంత్రి పదవి వచ్చిందని అనేక మార్లు చెబుతున్న జగన్ పవిత్రమైన బైబిల్ కు వ్యతిరేకంగా వ్యవహరించి రాష్ట్రంలో అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలతోటిడిపి అధినేత చంద్రబాబునుఅక్రమంగా కేసులోఇరికించి జైలులో పెట్టారని అన్నారు.33 కేసుల్లో ముద్దాయిగా ఉండిలక్ష కోట్లు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ48 వేల కోట్లుఅక్రమ ఆస్తులుకలిగిఉండితీవ్రమైనఆర్థిక నేరాలుఉన్న జగన్ఆనాడే క్రైస్తవానికి తిలోదాకలుఇచ్చిసాతానుగా మారాడని విమర్శించారు తల్లిని చెల్లిని వేధించడంతోపాటుసొంత బాబాయినిహత్యచేయించావని అతి క్రూర స్వభావంతో ఉన్న జగన్ సీఎంగా ఉండడానికి అనర్హుడు అన్నారు. సమావేశంలోస్టేట్ వైస్ ప్రెసిడెంట్ సురేంద్రబాబు,నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడుభరత్‌కుమార్‌రాయపాటిక్రిస్టియన్‌సెల్ నాయకులుపాల్గొన్నారు

రేపు వేంకటగిరిలో వైఎస్ఆర్‌సిపి మండలనాయకులతో నెదురుమల్లి : పాపకన్ను

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు,కార్యకర్తలు ఆదివారం వెంకటగిరి నియోజకవర్గ స మన్వ యకర్త, తిరుపతి జిల్లా అధ్యక్షులు, నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారము ఉదయం 10 గం టలకు వెంకటగి రిలోని ఎన్‌జిఆర్ భవన్ లో రాపూరు మండ లానికి సంబంధించి వైఎస్ ఆర్ సిపి పార్టీ బలోపేతం కొరకు నే దురు మల్లి రామ్‌కుమార్ రెడ్డి అధ్యక్ష తన దిశ నిర్దేశం చెయడం జరుగుతుందని రాపూరు వైఎస్ ఆర్ సిపి మండల అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి తెలియజేసారు.ఈ సంద ర్భంగా రాపూరు మండలంలోని జడ్పి టిసిలు ,ఎంపీటీసీలు, సర్పంచులు మరియు ఉప సర్పంచులు మండలంలోని అన్ని గ్రాపంచా యతీల, నాయకులు, కార్యకర్త లు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమా నులు పాల్గొనాలని రాపూరు మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.

చింతాల వెంకట్రావుని సన్మానించిన చిరు అభిమానులు

విశాలాంధ్ర - కావలి: పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి సినీ ప్రస్థానం 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, చిరంజీవి మెగా అభిమాని చింతాల వెంకట్రావుని శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాల యంలో మెగా అభిమానులు సన్మానించారు. కృషి, పట్టుదలకి చిరంజీవి మారు పేరని, ఆయన అభిమానులు అనేందుకు మాకు ఎంతో గర్వ ంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి కి తమ హృద యపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకటే శ్వర్లు, కావలి పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షుడు అలా శ్రీనాద్, రూరల్ యువత అధ్యక్షుడు జి.వెంకయ్య, సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్య పాలనకు స్వస్తి పలుకుదాం

- 9వ రోజు దీక్షలో మాలేపాటి వెల్లడి

విశాలాంధ్ర – కావలి: రాష్ట్రంలోని దౌర్జన్య పాలనకు స్వస్తి పలుకుదామని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సుబ్బానాయుడుతో కలిసి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు, యువత విభాగం సభ్యులు, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో కూర్చున్నారు. "అక్రమంగా అరెస్టు చేసిన బాబు ని వెంటనే విడుదల చేయాలి", "సైకో సీఎం డౌన్ డౌన్", "చేతకాని సీఎం దిగిపోవాలి", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. "నేను సైతం – బాబు కోసం" అనే బోర్డును ఏర్పాటు చేసి సంతకాలను అందులో చేశారు. అనంతరం సుబ్బానాయుడు మాట్లాడుతూ 72 సంవత్సరాల వయస్సు గల మా ప్రియతమ నాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాత్రికి రాత్రి అక్రమంగా అరెస్టు చేయడం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షతో కావాలనే చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయించారని మండిపడ్డారు. జగనన్న లేఅవుట్లు, గ్రావెల్ అక్రమ రవాణా, లిక్కర్ మాఫియా పై స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. ఈ సైకో పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిమలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, బీద గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

పెంచకోన క్షేత్రంలో తలనీలాలు వేలం

విశాలాంధ్ర – రాపూరు :రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నం దు శుక్రవారం ఉదయం 10 గం టలకు జరిగిన తలనీలాలు సేకరించుకునె హక్కు బహిరం గ వేలం పాటలలు/సీల్డ్ /ఆన్లైన్ టెండర్ నిర్వహించడం జరిగిం ది. ఈ బహిరంగ వేలం పాటలో ఏడు మంది 25,00,000/- చొ ప్పున ధరావత్తులు చెల్లించి పాటలో పాల్గొన్నారు ఈ వేలం పాటలో హెచ్చుపాటగా యాద గిరి ఇండియా హెయిర్ ఎంట ర్ప్రైజెస్ ,చీమకుర్తి వారు రూ.1,55,00,700/- పాట పాడి పాట దక్కించుకున్నారు. మరి యు మధ్యాహ్నం 2.00 గం లకు జరిగినది. దేవస్థాన భూ ములకు పాటదారులు రానం దున పాట వాయిదా వేయడ మైనది. ఈ కార్యక్రమంలో ఆల య సహాయ కమిషనర్ మరి యు కార్యనిర్వహణ అధికారికోవూరు జనార్ధనరెడ్డి ప్రధాన అర్చకులు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీసు సిబ్బంది పాల్గొన దం జరిగింది.

కె.వి రత్నం కుటుంబాన్ని పరామర్శించిన టైలర్ సోదరులు

విశాలాంధ్ర – లింగసముద్రం: ఉమ్మడి ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం టైలర్స్ మాజీ అధ్యక్షులు కె.వి రత్నం మృతి చెందారు ఈ క్రమంలో శుక్రవారం లింగసముద్రం లోని రత్నం ఇంటి వద్దకు వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించి వారి కుటుంబానికి మా రాష్ట్ర టైలర్స్ ప్రకాశం జిల్లా టైలర్స్ కందుకూరు టైలర్స్ వీరందరి తరపున ప్రగాఢ సంతాపం తెలిపారుఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ నాయకులు షేక్ నాగూరు గారు రాష్ట్ర టైలర్స్ నాయకులు షేక్ రఫీ కందుకూరు రాష్ట్ర టైలర్స్ సొసైటీ సంఘం రాష్ట్ర కన్వీనర్ పోగుల మల్లికార్జున మరియు జిల్లా నాయకులు షేక్ సుల్తాన్ భాష కందుకూరు మరియు లింగసముద్రం మండలం అధ్యక్షులు భక్తవత్సలం మరియు మండల కమిటీ వారు శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కె.వి రత్నం మృతికి సంతాపంగా లింగసముద్రంలోని టైలరింగ్ షాపులు మరియు బట్టల షాపులు స్వచ్ఛందంగా మూసి వేయబడ్డాయి.

యువతరాన్ని మత్తుకు బానిసలను చేసిన వైసిపి ప్రభుత్వం

- న్యాయానిదే అంతిమ విజయం
- చంద్రబాబు గారికి అవినీతి మరక అంటించలేరు
- యువత మేల్కోవాలి
- జగన్‌ను తరిమికొట్టాలి : ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర కందుకూరు రూరల్: నారా చంద్రబాబు నాయుడు పై కుట్ర విషయంలో అంతిమ విజయం న్యాయం వైపే ఉంటుందని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు. బాబు ఏ తప్పు చేయలేదు కాబట్టే, దేశ విదేశాల్లో సైతం ఆయనకు రోజురోజుకు మద్దతు పెరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద, తెలుగు యువత, ఐటీడీపీ ఆధ్వర్యంలో 9వ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు జరిగాయి. దీక్ష ముగింపు సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరావుమాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ని రాజకీయ కక్షతో అరెస్టు చేశారా లేదా అన్న విషయాన్ని చిన్న పిల్లలను అడిగినా చెబుతారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ విషయంలో చర్చకి రమ్మంటే వైసీపీ నేతలు నోరు తెరవడం లేదని, కనీసం అసెంబ్లీలో మన పార్టీ ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం ఇచ్చే ధైర్యం వారికి లేదన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేని దౌర్భాగ్యపు ముఖ్య మంత్రి, చివరకు వారిని గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మార్చారని విమర్శించారు. పట్టణంలోని ఉప్పుచెరువుతో పాటు మరికొన్ని చోట్ల గంజాయి విచ్చలవిడిగా అమ్ముతున్నా పోలీసులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి తరిమికొట్టకపోతే, రాష్ట్రం పరిస్థితి అంధకారమవుతుందని, ఎవరి పక్షాన నిలబడాలో ప్రజలే తేల్చుకోవాలని నాగేశ్వరరావు సూచించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యక్రమం జరగగా, ఇంటూరి నాగేశ్వరావు అందరికీ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజ వాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు చుండూరి శ్రీను, మద్దసాని మహేంద్ర, నెల్లూరు పార్లమెంట్ ఐటిడిపి ఉపాధ్యక్షుడు చుండూరి శ్రీకాంత్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకృష్ణ, మండలాల తెలుగు యువత అధ్యక్షులు రావులరవి, చెన్నారెడ్డి మహేష్, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, తెలుగు యువత నాయకులు జడరవీంద్ర, పంది్ళసురేష్, కొల్లిఅవినాష్‌రాచగర్ల శివ,నియోజవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, నియోజవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షుడు కొం గల ప్రకాష్, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ముళ్ళపాటి మహేష్, నియోజవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధి అత్యాల అనిల్, కందుకూరు పట్టణ ఐటీడీపీ కోఆర్డినేటర్ వలేటి వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ మట్టేపు సురేంద్ర, వలేటివారిపాలెం మండల ఐటిడిపి కోఆర్డినేటర్ మేకల అశోక్, గుడ్లూరు మండల ఐటిడిపి కోఆర్డినేటర్ బోయినదివాకర్,షేక్ షరీఫ్, మోదేపల్లిరమేష్,నల్లం సాయి, ధనుష్, మేకలఅశోక్‌పాల్గొన్నారు.

గణేషునికి ప్రత్యేక పూజలు అన్న వితరణ

- రామనాథేశ్వర శర్మ

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు లో జరుగుతున్న గణేష్ ఉత్స వాలలో రాపూరు శివాలయం లో ఏర్పాటుచేసిన తాత్కాలిక ఉత్సవ గణేష్ ను ఉత్సవ సం బరాలు 5 రోజుల కార్యక్రమ ములో మంగళవారం వినాయకుని తాత్కాలిక ఉత్సవ విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలతో నిర్వహించారు.ఐదు రోజుల కార్య క్రమములో నాల్గవ రోజైన శుక్రవారం ప్రత్యేక పూజలు, అన్న వితరణ కార్యక్రమాన్ని టి. ప్రతీ ప్ అద్వార్యాంలో శివాలయం యువ సంఘం, కార్యా నిర్వా హకులుగా, భక్తులందరికీ ఎటు వంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు రామనా థేశ్వర శర్మ (రాము) తెలియజేసారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ శివాలయం నందు గత 26 సంవత్సరముల నుండి గ్రామ స్తుల సహాయ సహకారాలతో శివాల యం యువ సంఘం కార్యాని ర్వహ కులు వినాయక చవితి తాత్కా లిక విగ్రహ ఉత్సవాలు నిర్వహి స్తున్నామని అందులో భాగం గాటి .ప్రతిప్ అద్వార్యాన నాల్గవ రోజు శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు సుమారు అన్న వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగిందని, సాయంత్రం విద్యా గణపతి పూజ నిర్వహించి విద్యార్థుల కు 200 మందికి విద్యా సామా గ్రా పంపిణీ చెయడం జరిగింద ని,రాత్రి గణే షుని సన్నిధిలో చిన్నారులచే భరత నాట్యం కా ర్యక్రమాన్ని ఏర్పాటు చెయడం జరిగిందని,తదుపరి ఊంజల్ సేవ వైభవంగా నిర్వహించడంజరిగిందని తెలియజేసారు. శు క్రవారం గణేషుని గ్రామోత్సవం కేరళా (కొచ్చిన్) 40 మంది ట్రూప్ వారిచే ప్రత్యేక మ్యూజికల్ ప్రొగ్రం, మేళతా ళాలు, తప్పెట్లు,మారి మెట్లు గొలిపే బాణా సం చారాలతో మధ్యాహ్నం గణే షుని గ్రామోత్సవం అత్యంత వైభవంగా యువత కేరింతల గణేష్‌పప్ప హెూరియా శరణ నిమజ్జనం చేయడం జరుగు తుందని రామనాథశ్వర శర్మ తెలియజేసారు.

చంద్రబాబు విడుదల కావాలని మాలకొండ యాత్ర

విశాలాంధ్ర – వలేటివారిపాలెం: అధినాయకుడు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, ఆయన త్వరగా విడుదల కావాలని కోరుకుంటూతెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరావు సారధ్యంలో నేడు శనివారం మాలకొండ యాత్ర నిర్వహించబడుతుందన్నారు నేడు నిరాహార దీక్ష అనంతరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి, కందుకూరు లోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో యాత్ర మొదలవుతుందని అన్నారు . మాలకొండ గ్రామానికి చేరుకున్న తర్వాత, అక్కడ నుంచి మెట్ల మార్గంలో కొండపైకి వెళ్లి, శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని అన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్యాహ్నం 2 గంటలకల్లా కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు .

విద్యా సమస్యలపై శాసన మండలిలో చర్చించిన ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో – నెల్లూరు: శాసనమండలి లో విద్య,ఉపా ధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారురాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక నూతన సంస్కరణలు ప్రవేశపెట్టివిద్యా ఫలాల నుప్రతి విద్యార్థికిచేరువ చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యా,ఉపాధ్యాయసమస్యల పై ప్రస్తావిం చారు. ఎంఈఓ1, ఎంఈఓ2 అధికారులకు జాబ్ చార్ట్ అమలుచేయాలనికోరారు, టోఫెల్ శిక్షణలోఇంగ్లీష్ టీచర్లకు అధిక వర్క్లోడ్,ఏర్పడినందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పరిష్కా రం చూపాలని కోరారుమోడల్ స్కూల్స్‌ని టీచర్లకు 010 అకౌంట్ ద్వారా జీతాలు చెల్లింపులగురించి మాట్లాడారు.

అల్లాదయతో బాబు బయటకు వస్తారు

తెలుగుదేశంపార్టీ నేతలు

విశాలాంధ్రబ్యూరో – నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు రిమాండ్నుంచిత్వరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూనెల్లూరు నగరం బట్వాడిపాలెం జామియా నూరుల్ ఉదామ దర్‌సాలోసందర్శించరు.మాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ రాష్ట్రకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేకప్రార్థనలుచేశారు. చంద్రబాబునాయుడు క్షేమంగాత్వరగా బయటకు రావాలనివారుదువాచేశారు. ముత్యంలాంటి తమనాయకుడు చంద్రబాబుని ఏమిచేయలేక జగన్రభుత్వం అక్రమకేసులు బనాయించడం సిగ్గుచేటని నారాయణ, సోమిరెడ్డి, కోటంరెడ్డిలు ఆరోపించారు. త్వరలోనే ఆయన బయటకు వస్తాంని2024లో వైసీపీపతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇలియాజ్‌జహీర్, బషీర్, కాలేషాసా ఫర్మొహిద్దీన్, నౌసాద్,ఉస్మాన్, ఖాదర్ కరిముల్లా పాల్గొన్నారు.

అధికార పక్ష నాయకులదోపిడీ ఆగేది ఎన్నటికి: జనసేన

విశాలాంధ్ర బ్యూరో – నెల్లూరు : కోవూరు పెత్తందారులు చేస్తున్న ఈ దోపిడీ ఆగేది ఎన్నటికి అని జనసేన నాయకులు కిషోర్ ప్రభు త్వాన్ని ప్రశ్నించారు.సర్వే నెంబరు 256 రాజుపాళెం, కోవూరు నియోజకవర్గం. .సీలింగ్ భూమి ప్రైవేటు వ్యక్తుల పరం ఎలా అయ్యాయి అని ప్రశ్నించి మూడు నెలలు అవుతున్న ఇంకనూ సరైన సమాచారం అందించలేని రెవెన్యూ వ్యవస్థ...వీఆర్వో వచ్చి ఇప్పుడు ఎవరి పేరు మీద ఉన్నాయో చూపిస్తున్నారు. కానీ గతంలో ఎమ్మార్వో ఇది ప్రభుత్వ స్థలము ఎవరికి ఇచ్చి ఉండ లేదు అని ప్రకటించిన స్థలం ఏవిధంగా అన్యాక్రాంతం అయి ంది, అదేవిధంగా ప్రైవేటుపరమైనప్పుడు దీనిని 13 ఫైనాన్స్ నిధులతో 2 లక్షల రూపాయలతో ఏ విధంగా మట్టి పూడ్చారు అని అడిగితే ఇంక నువ్వు నీళ్లు నమ్ముతు న్నారు .కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న అతని అనుచరులైన పెత్తందారులు చేస్తున్న ఈ దోపిడీ ఆగేది ఎన్నటికీ.నిజానిజాలు తెలిసేది ఎన్నటికీ అన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కిషోర్ ఉపాధ్యక్షులు సుధీర్లుప్రభుత్వాన్నిప్రశ్నిస్తున్నారు

ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిపోయింది

- చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గం
- పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్

విశాలాంధ్ర – కావలి: ఏపీలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడడం సైకో పాలనలో ఆనవాయితీగా మారిపోయిందని పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించారు. కావాలనే కేసులపేరుతో చంద్రబాబును వేధిస్తూ సైకో ఆనందం పొందుతున్నారని సీఎం జగన్‌పై మండిపడ్డారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడపాలని చూస్తున్నారని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అణిచివేస్తామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కొనసాగాలన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో సైకో పాలన జరుగుతుందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు అంకితమైన చంద్రబాబు ని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు తనపై చేయడం బాధాకరమన్నారు. మావి తోక పార్టీలు అయితే నిన్నకాక మొన్న వచ్చి అవినీతి పాలన చేస్తున్న వైసీపీ ది ఏ పార్టీ అని ప్రశ్నించారు. తాను 30 ఎకరాల లేఅవుట్ వేశానని ఎమ్మెల్యే ఆరోపించారని, తాను ఎక్కడ 30 ఎకరాలు లేఅవుట్ వేశానో ప్రజాక్షేత్రంలో నిరూపించగలరా? అని సవాల్ విసిరారు. తమ బంధువులకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో అనుమతులతో బంధువులు ప్లాట్లు వేసుకున్నారని, వాటికి అక్కడే అధికారికంగా గ్రావెల్ వేసుకున్నారని చెప్పారు. తన కార్యాలయం గురించి మాట్లాడిన ఎమ్మెల్యే ముందు అసలు ఏం జరిగిందనే విషయాలు తెలుసుకోవాలని సూచించారు. గౌరవప్రదంగా తాత్కాలిక కార్యాలయాన్ని కట్టుకుంటామని చెప్పి మరి కట్టామని, అక్రమంగా కట్టానని నిరూపిస్తే అలానే ధ్వంసం చేయాలని అన్నారు. బట్లదిన్నెలో రోడ్డు వేస్తుంటే ఆపానని ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావట్లేదని మండిపడ్డారు. అక్రమ గ్రావెల్ ని మాత్రమే తాను ఆపానని, అభివృద్ధికి తను అడ్డు కాదని చెప్పారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఎదిగి, కష్టపడి ప్రజాసేవ కోసం మాత్రమే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ప్రతాప్ రెడ్డి లాగా అక్రమ గ్రావెల్, ఇసుక దోపిడీల కోసం రాలేదని ధ్వజమెత్తారు. బీసీలు అంటే ఎమ్మెల్యేకి లోకువా అని, తనను దూషిస్తే తాను కూడా తిరిగి మాట్లాడగలనని, కానీ సంస్కారం అడ్డు వచ్చి మాట్లాడడం లేదని చెప్పారు. ఎమ్మెల్యేకి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, సమస్యలపై మాత్రమే తాను మాట్లాడుతానని, అకారణంగా వ్యక్తిగత దూషణలకు దిగనని అన్నారు. కల్తీ మద్యం ప్రజల చేత తాగించి ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఎమ్మెల్యే తన గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని అన్నారు.

నేడు కావలి పట్టణంలో ర్యాలీ: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ, రాష్ట్రంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం కొనసాగాలని కోరుతూ శనివారం సాయంత్రం కావలి పట్టణంలో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పసుపులేటి సుధాకర్ చెప్పారు. తమ ట్రస్ట్ కార్యాలయం నుంచి కావలి బ్రిడ్జి సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని, పార్టీలకు అతీతంగా యువత, మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబుకు ప్రతిబంధకాలన్నీ తొలగిపోవాలి

: యాగం నిర్వహించిన కోటంరెడ్డి



విశాలాంధ్ర బ్యూరో – నెల్లూరు: టిడిపిఅధినేతనారాచంద్ర బాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో ఆందోళనకార్యక్ర మాలు కొనసాగు తున్నాయి. రోజుకొక పద్ధతిలో నిరసనలు తెలియజేస్తూ ప్రభుత్వ కుట్ర కోణాన్ని విమర్శిస్తున్నారు. చంద్రబాబు నాయుడుకు ఎదురవుతున్న ప్రతిబంధకాలు తొలగాలని, రాజకీ యకుట్రలు చెరిగిపోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిబంధ విమోచన యాగాన్ని నిర్వహించారు. వేదపండితల సమక్షంలో ఈయాగం శాస్త్రోక్తంగాసాగింది. టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా ఈ యాగంలో పాల్గొన్నారు. యాగం అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత నెలకొన్నపరిస్థితులు, రాజకీయకుట్రలనేపద్యంలో ఆయనకు ఎదురవుతున్నప్రతిబంధకాలన్నీ తొల గిపోయాలని, నారా లోకేష్ కు కుట్రలను ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలని బంధ విమోచన యాగా న్ని నిర్వహించినట్లు తెలిపారు. కోట్లాదిమంది ప్రజలఆశీస్సులతో,ప్రపంచంలోఉండే తెలుగువా రంతాచంద్రబాబు. నాయుడుకోసం చేస్తున్నపోరా టాలు, పూజలు ఫలించాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ని కోరుకున్నట్లు కోటంరెడ్డి తెలియజేశారు. త్వరలోనేచంద్రబాబుకు మంచి రోజు లొస్తాయని, రాష్ట్రప్రజల ఆశీస్సులతోమళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు.

వైభవంగా విఘ్నేశ్వర నిమజ్జన గ్రామోత్సవం

అలరించిన ఉట్టి కార్యక్రమాలు - చిన్నారులకు ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర – అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వినాయకుని నిమజ్జన గ్రామ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మండలంలోని శ్రీకొలను ,కావలి ఎడవల్లి, గుంపర్లపాడు, చిరమన ,అనుమ సముద్రం, ఏఎస్పేట గుడిపాడు, రాజగోలు, జమ్మవరం గ్రామాల్లో వినాయక నిమజ్జన గ్రామోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా ఆయా గ్రామాల్లో ఉట్టి మహోత్సవాలు, పిల్లలకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏఎస్పేట బస్టాండ్ సెంటర్లో బలిజ కాపులు, బస్టాండ్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వాహకులు , దాతల సహకారంతో ప్రత్యేక నైవేద్యాలు ఏర్పాటు చేశారు. శ్రీ స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి నిమజ్జనానికి తరలించారు. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ప్రజలు స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

చరిత్రను మరిచితే భవిష్యత్తు ఉండదు

మేకపాటి రాజమోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ఉదయగిరి మాజీ ఏఎంసి చైర్మన్ అలీ అహ్మద్

విశాలాంధ్ర – వరికుంటపాడు: నిజాయితీకి క్రమశిక్షణకు మారుపేరు అయినటువంటి మేకపాటి రాజమోహన్ రెడ్డి పై ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్. మండల కేంద్రంలో అలీ అహ్మద్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగుసార్లు ఉదయగిరి శాసనసభ్యుడుగా చంద్రశేఖర్ రెడ్డి గెలవడానికి కారణమైన రాజమోహన్ రెడ్డిని దూషించడం, ఆస్తి పంపకం చేయలేదని అసత్యాలు ప్రకటించడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ఎంతోమంది చంద్రశేఖర్ రెడ్డికి 2019లో ఉదయగిరి అసెంబ్లీ టికెట్ ఇవ్వొద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన, ముఖ్యమంత్రికి ఆయనపై ఉన్న అభిమానంతో టికెట్ ఇచ్చి 36వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో రాజమోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో గెలవడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులకు కక్కుర్తి పడి తను కూర్చున్న కొమ్మనే నరుక్కున్నాడని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పై ఎనలేని అభిమానం చూపిస్తున్న చంద్రశేఖర్ రెడ్డికి భవిష్యత్తులో నారా వారి విశ్వరూపం చూస్తాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో మండలపు తిరుపతి నాయుడు, జే సి ఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దాసరి ఒబయ, ఆవులయ్య, బత్తినరాజేంద్ర, గుర్రంకొండ ఒబయ్య, తోటల చెరువుపల్లి సర్పంచ్ మౌలాలి, బొల్లామురళి, ముసలయ్య, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం పూజలు చేయించిన మాజీ మంత్రి

- కుటుంబసభ్యులఆధ్వర్యంలో విశేష పూజలు

నెల్లూరుశివాజీసెంటర్లో ఉట్టిలాగియువతను ఉత్సాహపరిచిననారాయణ

విశాలాంధ్రబ్యూరో – నెల్లూరు: వినాయకచవితి సందర్భంగా నెల్లూరు నగరంలో కన్నులపండువగా వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలు వినాయక ప్రతిమలను మాజీమంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి, కుమార్తె శర్ని సందర్శించారు. గాంధీబొమ్మ సమీపంలోని ట్రంక్ రోడ్డులోని శివాజీ సెంటర్లో సింహపురి విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం తీసుకున్న తరువాత తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అక్కడే ఉట్టి కార్యక్రమం ఏర్పాటు చేయగా తాడులాగి ననారాయణ స్థానిక యువతను ఉత్సాహ పరిచారు. అనంతరం కాపువీధిలో కొలువుదీరిన వినాయకస్వామిని ఆయనదర్శిం చుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిఆశీస్సులు అందుకు న్నారు. అనంతరం 39వ డివిజన్ లో పర్యటించిన నారాయణకు స్థానిక నేతలు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జైల్లో ఉన్న టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ పూజలు చేసినట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీకి తగిన మూల్యం చెల్లించే సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో నారాయణ వెంట మాజి మున్సిపల్‌చైర్మన్‌అనురాధ,టీడీపీముఖ్యనాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

పోలీసు అధికారా... వైసీపీ గూండానా

విశాలాంధ్ర బ్యూరో – నెల్లూరు: కనుపూరుకు చెందినదళితుడు వెంకటరమణయ్యనుదారుణంగా హింసించేహక్కు ఆయనకు ఎవరిచ్చారు.సీఐ అంకమరావుపై జిల్లాఎస్పి చర్యలు తీసుకోకపోతే వెంకటాచలం పోలీసు స్టేషన్నుదళిత సంఘాలతోముట్టడిస్తాం.మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డైరెక్షన్‌లోనే సర్వేపల్లి నియోజకవర్గంలో దళితులపై దారుణాలు.నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణ య్య, ఎస్సీ సెల్ రాష్ట్రఅధికారప్రతినిధి మాతంగి కృష్ణవైసీపీ అధికా రంలోకి వచ్చినతర్వాతసర్వేపల్లి నియోజకవర్గంలో దళితులపై దాడు లు, దుర్మార్గాలు పెరిగిపోయాయిమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డైరెక్షన్ లోనే ఇవన్నీ జరుగుతున్నాయి. ఆయన చర్యలతో అమాయక దళితులు ప్రాణాలు కోల్పోతున్నారుకాకాణికి రైట్ హ్యాండ్‌గా వ్యవహరించే ఎస్సై కరిముల్లాదాడిలో తీవ్రంగా గాయపడిన అనికేపల్లికి చెందిన గిరిజన యువకుడు మతిస్థిమితం కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న పరిస్థితిసర్వేపల్లిలో ఓ ముస్లిం యువకుడు ఎస్సై కరిముల్లా కొట్టిన దెబ్బలకు తీవ్ర ఆందోళనకు గురై ప్రాణాలు కోల్పోయాడు మనుబోలు మండలం చెర్లోపల్లి, వెంకన్నపాళెంలో దళితులు ఆత్మహత్యాయత్నం చేసుకునేలా కాకాణి వేధించాడు వెంకటాచలం మండలం గుడ్లూరువారిపాళెంలో జరిగిన ఓ దళితుడి హత్య కేసును అప్పటి సీఐ పక్కదారి పట్టించడంతో ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకుని సస్పెండ్ చేయించిందిఇదే వెంకటాచలం పోలీసులు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యవకుడు ప్రాణాలుపోవ డానికి కారణమయ్యారు.పొదలకూరు పోలీసు స్టేషన్‌లో ఉదయగిరి నారాయణ ప్రాణాలను బలితీసుకుని ఆత్మహత్యగా చిత్రీకరించారు పక్కా పథకం ప్రకారం సర్వేపల్లి నియోజకవర్గంలోదళితులపై దాడులకు పాల్పడుతున్నారు. దళితుల్లోనూ ప్రధానంగా మాదిగ సామాజిక వర్గంపై కక్షకట్టారు. భూములను లాక్కోవడం నుంచి ప్రాణాలు తీయడం వరకు అనేక దుర్మర్గాలు చేస్తున్నారు.ఈదారుణాల పరంపంలోనే ఇప్పుడు వెంకటాచలం సీఐ అంకమరావు కనుపూరుకు చెందిన మోమిడి వెంకటరమణయ్యపై ప్రతాపం చూపారు కుటుంబంలో పశువుల విషయంలో ఏర్పడిన వివాదంలో వెంకటరమణయ్యను నిర్బంధించి దారుణంగా హింసించారు.దళితుడిని విచక్షరహితంగా కొట్టి గాయపరిచే హక్కు ఈ సీఐ అంకమరావుకు ఎవరిచ్చారన్నారు. ఆయన పోలీసు అధికారి అనుకుంటున్నాడా..లేక వైసీపీ గూండాగా భావిస్తున్నాడా చికిత్స పొందడానికి ఆస్పత్రికి వెళ్లిన వెంకటరమణయ్యను భయభ్రాంతులకు గురిచేసిన సీఐ అంకమరావు తన వాహనంలో తీసుకెళ్లి గూడూరు వద్ద వదిలిపెట్టారు .తెల్లకాగితాలపై బలవంతంగా సంతకాలు చేయించుకుని తాము చేసిన దుర్మార్గాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారన్నారు. చివరకు బాధిత కుటుంబానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అండగా నిలవడంతో అర్ధరాత్రి తర్వాత కేసు నమోదు చేశారన్నారు.జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరెడ్డి తక్షణం స్పందించి వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో జరిగిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.వెంకటరమణయ్యపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన సీఐ అంకమరావుపైతగు చర్య తీసుకోకపోతే మాఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..వెంకటాచలం పోలీసు స్టేషన్‌ను ముట్టడించబో తున్నాంసీఐలు గంగాధర్ రావు, జగన్ మోహన్ రావులకు పట్టిన గతే అంకమరావుకు కూడా ఖాయం సర్వేపల్లి నియోజకవర్గంలో దళితులపై జరుగుతున్న దాడుల గురించి వైసీపీలోని దళిత నేతలు, ప్రజాప్రతినిధులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దళితులపై కక్షకట్టిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

అశోక్ లైలాండ్ ట్రక్కు ఆటో బోల్తా - డ్రైవర్‌కి స్వల్ప గాయాలు

విశాలాంధ్ర – రాపూరు : రాపూరు మండలంలోని బొజ్జనపల్లి చెరువు వద్ద కల్వర్టును డీ కోని అశోక్ లైలాండ్ ట్రక్ ఆటో డీ కోని బోల్తా పడడంతో డ్రాయర్‌కి స్వల్ప గాయలు 108 లో రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వివరాల మేరకు నెల్లూరు రామకోటయ్య నగర్ కి చెందిన నాగేశ్వర్ రెడ్డి ట్రక్ ఆటో బాడుగ కు బెంగళూరుకి వెళ్లి తిరిగి వస్తున్న నేపథ్యంలో బొజ్జనపల్లి చెరువు దగ్గర కల్వర్టును ట్రక్కు ఆటో ఢీకొని బోల్తా పడిందని. ఆటో నడుపుతున్న నాగేశ్వర్ రెడ్డి స్వల్ప గాయాల తో బయట పడ్డారని. గాయపడిన అతనిని 108 వాహనంలో రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.